జై తెలంగాణ

వాడవాడలా ఆవిర్భావ శోభ

నా తెలంగాణ కోటి



వెంకటేశ్వరనగర్ బచ్‌పన్ స్కూల్‌లో..



వైఎస్సార్‌టీపీ కుత్బుల్లాపూర్ కో.ఆర్డినేటర్ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో..



వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ సన్న కవిత



జగద్గిరిగుట్ట బస్టాప్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలహారం వేస్తున్న కార్పొరేటర్ జగన్



జాతీయజెండాను ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్



సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కొంపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్

కోటి రత్నాల వీణ



కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్

తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. రాష్ట్రం ఆవిర్భవించి పదో వసంతంలోకి అడుగు పెడుతున్న నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. అదే విధంగా వివిధ ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో రాజకీయ పార్టీల నాయకులు, ప్రతిప్రతి నిధులు పాల్గొని అమరవీరులను త్యాగాలను స్మరించుకున్నారు. అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటంతోనే ప్రత్యేక తెలంగాణ సాధ్యమైందన్నారు.

– కుత్బుల్లాపూర్



నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన అవతరణ వేడుకల్లో కొలన్ హన్మంతరెడ్డి, కాంగ్రెస్ నేతలు



చింతల్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్



దుండిగల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ సుంకరి కృష్ణవేణి, కౌన్సిలర్లు



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ నీలారెడ్డి



రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్



కుత్బుల్లాపూర్ గ్రామంలోని బీజేపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగువేస్తున్న జిల్లా కార్యదర్శి భరతసింహారెడ్డి



భౌరంపేట్‌లో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి



సూరారం నార్త్ సిటీ హైస్కూల్‌లో..



గాంధీనగర్ ఐలా కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న కమిషనర్ విజయ



కుత్బుల్లాపూర్‌లో వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్

క్లుప్తంగా

నేడు రైతు దినోత్సవం

దుండిగల్: దుండిగల్ మండల పరిధి భౌరంపేట్‌లోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద శనివారం రైతు దినోత్సవం జరుగనుందని కుత్బుల్లాపూర్ వ్యవసాయాధికారి మాధవరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్‌తో పాటు ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారని అన్నారు. పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతు సమితి సభ్యులు, రైతులు పాల్గొనాలని వ్యవసాధికారి కోరారు.

నేడు దశాబ్ది ఉత్సవాలకు ఎమ్మెల్యే

నిజాంపేట్: తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా శనివారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో జరిగే వేడుకలకు ఎమ్మెల్యే వివేకానంద్ హాజరు కానున్నట్లు మేయర్ నీలారెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 7.30 గంటలకు డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్‌తో కలిసి 9, 10 డివిజన్లలో కార్పొరేటర్లు పాదయాత్ర చేయనున్నారని తెలిపారు. అనంతరం భౌరంపేట్‌లోని పీఏసీఎస్ కార్యాలయంలో జరిగే రైతు దినోత్సవ వేడుకలకు హాజరు కానున్నట్లు తెలిపారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

చింతల్: డివిజన్‌లోని భగత్‌సింగ్‌నగర్ నల్లపోచమ్మ దేవాలయం నూతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఈనెల 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు నిర్వహించినట్లు ఆలయ కమిటీ ఓ ప్రకటనలో తెలిపింది. ఈనెల 3న నల్ల పోచమ్మ నూతన విగ్రహం ఊరేగింపు, 4వ తేదీన సాయంత్రం 4.30 గంటల నుంచి గణపతి పూజ, 5వ తేదీన ఉదయం 6గంటలకు గర్భాలయ ప్రవేశం, 6వ తేదీన భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లింపు, అమ్మవారి దర్శన భాగ్యం కల్పిస్తారు.

ఉత్తమ పోలీసులకు రివార్డులు



మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న మహిళా కానిస్టేబుల్



ఎస్సై వెంకటేశ్వర్లుకు అవార్డు అందజేస్తున్న సీపీ స్టీఫెన్‌రవీంద్ర

కుత్బుల్లాపూర్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న పోలీస్ సిబ్బందికి మంత్రి మల్లారెడ్డి, సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర రివార్డులతో పాటు అప్రిషియేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. పేట్‌బషీరాబాద్ పీఎస్‌కు చెందిన ఎస్సై వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ భరత్, కానిస్టేబుళ్లు విజయలక్ష్మి, కల్యాణి, శ్రీనివాస్‌లు రివార్డులు అందుకున్నారు.

రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టుల సేవలు మరువలేనివి



ప్రగతి నివేదిక బుక్‌లెట్‌ను జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టుల సేవలు మరువలేనివని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం పేట్ బషీరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గడిచిన 9 ఏళ్లలో వ్యవధితో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల 'ప్రగతి నివేదిక బుక్‌లెట్'ను ఆయన ఆవిష్కరించారు.

- అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జర్నలిజం అనేది ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలన్నారు. అందరు కలిసి పనిచేసినప్పుడే ప్రజలకు మేలు చేయగల్గుతామన్నారు. తన తండ్రి స్వర్గీయ కేఎం పాండు జ్ఞాపకార్థం ప్రెస్‌క్లబ్ సమావేశ మందిరాన్ని తన సొంత నిధులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత, పథకాలు అందించడంలో ముందుంటానన్నారు.
- ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్టులకు అందించేందుకు తప్పక సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతిసాగర్, జర్నలిస్ట్ సంఘాల అధ్యక్షులు బాలరాజు, సుధీర్ మాంకాల, లాలయ్య, శివాజీ, వెంకట్, శేఖర్ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు

కుత్బుల్లాపూర్: బచ్‌పన్ విద్యా సంస్థల చిన్నారులకు శుక్రవారం అపురూప కాలనీలోని టీవీఆర్ మోడల్ స్కూల్‌లో క్రికెట్ పోటీలు నిర్వహించారు. వెంకటేశ్వరనగర్, సూరరం బచ్‌పన్ స్కూళ్లకు చెందిన యూకేజీ విద్యార్థులకు జరిగిన పోటీలను అకాడమీ డైరెక్టర్ సూర రవిచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బుడిబుడి అడుగులతో బ్యాటింగ్, బౌలింగ్‌లతో చిన్నారులు ఆకట్టుకున్నారు. అనంతరం రన్నరప్, విన్నర్ జట్లకు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేసింది. చిన్నారుల తల్లిదండ్రులు ఈ పోటీలకు హాజరై సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణారెడ్డి, సూరారం బచ్‌పన్ డైరెక్టర్ వేణుమాధవ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విజయవంతంగా బాలుడికి శస్త్ర చికిత్స

సుభాష్‌నగర్: తొమ్మిదేళ్ల బాలుడు ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు కుడిచేయి పైభాగంలో గోడ కూలింది. తీవ్ర గాయం కావడంతో సూరారం మల్లారెడ్డి ఆస్పత్రి వైద్యులు విజయవంతంగా శస్త్ర చికిత్స పూర్తి చేశారు. ఆస్పత్రికి చెందిన సీనియర్ వస్కులర్ సర్జన్ డాక్టర్ సంజీవ్‌రావు ఆధ్వర్యంలో బాలుడిని పరిశీలించిన వైద్య బృందం కుడి చేయి లోపల అనేక ఇసుక, బురద రేణువులతో కణజాలం నిండిపోయిందన్నారు. అదే విధంగా కండరాల నష్టంతో ఓపెన్ గాయం ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆర్థోపెడిక్ డాక్టర్ వేణుమాధవ్, ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ రఘురామ్ గాయాన్ని శస్త్ర చికిత్సతో మూసివేశారు. ప్రస్తుతం బాలుడి కూడి చేయి వేళ్లల్లో కదలికలు ఉన్నాయని తెలిపారు. ఆరోగ్యం నిలకడగా ఉండటంతో బాలుడిని డిశ్చార్జ్ చేసినట్లు వైద్యులు తెలిపారు.

5 కిలోల గంజాయి స్వాధీనం

కుత్బుల్లాపూర్: మేడ్చల్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇద్దరు గంజాయి విక్రయదారుల నుంచి 5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారి విజయ్‌భాస్కర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ప్రొహిబిషన్ అధికారి మాధవయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మేడ్చల్ డీటీఎఫ్ బృందం విశ్వసనీయ సమాచారం మేరకు చింతల్ బస్టాప్ సమీపంలోని ప్రసన్నాంజనేయ ఆలయం వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న వనపర్తి జిల్లా గుంటిపల్లి గ్రామానికి చెందిన రామాంజనేయులు, వనపర్తి జిల్లా దుప్పల్లి గ్రామానికి చెందిన శివకుమార్‌లను తనిఖీ చేయగా వారి వద్ద 5కిలోల డ్రై గంజాయి దొరికింది. దీంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం నుండి ఓ వ్యక్తి నుండి గంజాయిని కొనుగోలు చేసి నగరంలోని వివిధ ప్రాంతాల్లో గంజాయి సేవించే వారికి అమ్ముతున్నట్లు అంగీకరించారు. నిందితులపై కేసు నమోదు చేసిన డీటీఎఫ్ పోలీసులు తదుపరి విచారణ కోసం కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ శాఖ అధికారులకు అప్పగించారు. ఈ తనిఖీల్లో డీటీఎఫ్ బృందం సభ్యులు సహదేవుడు, సలీమ్, సత్తార్, చెన్నయ్య, సంజయ్‌లు పాల్గొన్నారు.



డీటీఎఫ్ పోలీసులకు గంజాయితో పట్టుబడిన నిందితులు



ఫాక్స్‌సాగర్‌లో ఓ వైపు అధికారులు గుర్రపుడెక్క మొక్కలను తీసివేయిస్తున్నప్పటికీ మరోవైపు నుంచి పెరుగుతూనే ఉన్నాయి. చెరువులోని నీటిని గుర్రపుడెక్క పూర్తిగా దాచేసినట్లుగా కనిపిస్తున్న ఈ దృశ్యం ఆకట్టుకుంటోంది. గుర్రపుడెక్కను ఎప్పుడు తొలగిస్తారని పర్యావరణ ప్రేమికులు ప్రశ్నిస్తున్నారు. – జీడిమెట్ల

కొత్తచెరువులోని నిర్మాణాల తొలగింపు

సుభాష్‌నగర్: సూరారం డివిజన్ శ్రీరాంనగర్‌లోని గాజుల రామారం సర్వే నం.23లో కబ్జాకు గురవుతున్న కొత్తచెరువుపై శుక్రవారం ఆక్రమణల మధ్య కొత్తచెరువు అనే శీర్షికన 'సాక్షి'వెలుగులోకి తేవడంతో రెవెన్యూ యంత్రాంగం కదిలింది. కుత్బుల్లాపూర్ తహసీల్దార్ సంజీవరావు ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రేణుక శుక్రవారం ఉదయం తమ సిబ్బందితో అక్కడికి చేరుకుని జేసీబీతో 3 గదులను, 4 బేస్‌మెంట్లను తొలగించారు. అదే విధంగా చెరువులో మట్టి పోసి దాని చుట్టూ ప్రహరీల ఏర్పాటు చేసిన ఇనుప రేకులను తొలగించారు. తొలగిస్తున్న సమయంలో కబ్జారాయుళ్లు పత్తా లేకుండా పోయారు. చెరువులో మట్టి పోస్తుంది ఎవరు.. ఇప్పటికీ ప్లాట్లుగా చేసి ఎవరెవరికి ఎంత విక్రయించారన్న కోణంలో రెవెన్యూ అధికారులు విచారణ చేపడుతున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సంజీవరావు మాట్లాడుతూ.. చౌకగా వస్తుందని ప్రభుత్వ, చెరువు స్థలాలను కొని మోసపోవద్దని సూచించారు. కబ్జాల పాల్పడుతున్న వారి పేర్లు తెలియజేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.



కొత్త చెరువు ఎఫ్‌టీఎల్‌లో వెలిసిన నిర్మాణాలను కూల్చివేస్తూ..

సాక్షి ఎఫెక్ట్..



చెరువు స్థలంలో మట్టితో నింపి ఏర్పాటు చేసిన ఇనుప ఫెన్సింగ్ రేకులను తొలగిస్తున్న దృశ్యం



అనుమతి లేని నిర్మాణం.. | పట్టించుకోని అధికార గణం

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట సీపీఐ ఆఫీస్ సమీపంలో మూడంతస్తుల అనుమతి లేని నిర్మాణం చేపడుతున్నారు. మొదటి అంతస్తు వెళ్లే సరికి అడిగేవారుల లేరని మరో 4 ఫీట్ల మేర స్లాబ్ ముందుకు జరిపారు. ఇక ఆ రోడ్డులో రెండు నెలలుగా బిల్డింగ్ మెటీరియల్ వేయడంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దీనికి తోడు డ్రైనేజీ లీకేజీతో కంపుపై కొడుతోంది.అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు తెలిపారు. గత నెలలో కూడా సాక్షిలో ‘నిఘా లేక నిర్మాణాలు చకచకా’ అనే శీర్షికతో ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా ఆ నిర్మణాలు పూర్తి కూడా అయ్యాయి. ఇలా అధికారులు చూసీచూడనట్టు వ్యవహరించడంతో నిర్మాణాలకు హద్దు అదుపు లేకుండా జోరుగా సాగుతున్నాయి.

